సూర్య
www.suryaa.com

# విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

వైరా కానిస్టెన్సీకి
ఆర్సి ఇంచార్జ్ కావలెను

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...







సోమవారం 28, ఏప్రిల్ 2025 8 పేజీలు


# గిరిజనం గజగజ






వివరాలు 2 లో..


- కర్రెగుట్టపై కగార్ ఆపరేషన్
- 6 రోజులుగా జరుగుతున్న కూంబింగ్ ఆపరేషన్
- కాల్పుల మోతతో దద్దరిల్లుతున్న కర్రెగుట్టలు
- భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని అటవీ గ్రామాల గిరిజనులు గత ఆరు రోజులుగా భయం గుప్పెట్లో కాలం గజగజ వణుకుతున్నారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలం సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లాకు చెందిన కర్రెగుట్టలపై భారీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో గత ఐదు రోజుల క్రితం భద్రత బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. మావోయిస్టు నిర్మూలనలో భాగంగా ఆ ప్రాంతంలో హెలికాప్టర్లు తిరుగుతూ, ఫైరింగ్, బాంబింగ్ జరుగుతుండడం వల్ల ఆ చప్పుళ్ళకు కర్రెగుట్ట కింది భాగంలోని అటవీ గ్రామాల గిరిజన ప్రజలు భయంతో గడుపుతున్నారు. ఎక్కడ తమ గ్రామాలకు ముప్పు వాటిల్లుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అక్కడి గిరిజనం బతుకు బండి నడవాలంటే అటవీ ఉత్పత్తుల సేకరణకు లేదా కూలి పనులకు వెళ్లాల్సిందే. కానీ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల వల్ల గ్రామం దాటి వెళ్లలేక అక్కడే భయంతో బతకలేక సతమతమవుతున్నారు. తాగునీటి కోసం సమీపంలోని వాగుకు వెళ్లాలన్నా పదిమంది గుంపుగా వెళ్లి రావలసిన పరిస్థితి ప్రస్తుతం ఆయా గ్రామాలలో ఉంది.

## నేడు జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఏప్రిల్- 27 : నేడు (సోమవారం) మ. 2.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటి సమావేశాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటి ఛైర్మన్ రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి సమావేశంలో జిల్లాలో నిర్దేశిత కేంద్ర పథకముల అమలులో ప్రగతి, చర్యలపై సమీక్షించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ పోరు గర్జన



- మాజీ మంత్రి వనమా నాయకత్వంలో కదిలిన గులాబీ దండు
- మంగళహారతి పట్టిన వనమా సతీమణి పద్మావతి
- వనమా రాఘవేంద్రరావు నాయకత్వంలో ఏర్పాట్లు
- కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా బయలుదేరిన పార్టీ శ్రేణులు
- కెసిఆర్ జిందాబాద్, వనమా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలో నలుమూలల నుండి గులాబీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున వరంగల్ కు తరలి వెళ్లారు. గత నాలుగు రోజులుగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన తనయుడు అనుమా రాఘవేంద్రరావు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి నాయకులను కార్యకర్తలను సమీకరించడం జరిగింది. ఆదివారం ఉదయం నుండే వనమా నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు పట్టణాలలోని గులాబీ శ్రేణులు ఆ ప్రాంతాల్లోని గులాబీ జెండాలతో పెద్ద ఎత్తున ప్రదర్శనగా వనమా గృహానికి చేరుకున్నారు.




2లో

# గిరిజనం గజగజ

గ్రామం దాటి బయటకు పోవద్దని, రాత్రి సమయంలో ఇంటి ఆవరణ దాటి వెలుపలికి రావద్దని భద్రతాబలగాలు ముందే హెచ్చరించడంతో తమ వద్ద ఉన్న కొద్దిపాటి నిత్యవసర సరుకులనే సర్దుకుని తింటూ ఆయా గ్రామాల ప్రజలు ఇల్లు వదిలి బయటకు రావడం లేదు. కర్రెగుట్ట సమీపంలోని గ్రామాలు కావడంతో గడియ గడియకు తుపాకీ పేలుళ్ల చప్పుళ్ళు వింటున్నామని ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు.

### అటవీ గ్రామాల్లో హై టెన్షన్

రెండు రాష్ట్రాలలో 150 కిలోమీటర్ల పరిధిలో వ్యాపించి ఉన్న కర్రెగుట్ట కింద భాగాన ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని రాంపురం, ఊట్లపల్లి, భీమారం, కస్తూరిపాడు, నడిపల్లి, నంబి, పూజారి కాకేరు, తెలంగాణకు చెందిన కలిపాక, తిప్పాపురం, కొత్తగుంపు,సీతారాంపురం,పెంకవాగు,ముత్తారం,బొల్లారం,కొంగాల,టేకులగూడెం బిజినేపల్లి గ్రామాలు ఉన్నాయి. కర్రెగుట్టపై కేంద్ర బలగాలు మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ను చేపట్టిన నాటినుండి ఆయా గ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా భయంతో గడుపుతున్నారు. దీనికి తోడు ప్రసారమాధ్యమాలలో కర్రెగుట్ట ఆపరేషన్ గురించి ఇదిగో పులి అంటే అదిగో తోక అనేలా వస్తున్న కథనాలను చూసి ఆ గ్రామాల గిరిజనులు మరింత భయపడుతున్నారు.శనివారం మధ్యాహ్నం ఛత్తీస్గఢ్, తెలంగాణా రాష్ట్రాల పోలీసు అధికారులు ధృవీకరించకుండానే, ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే 28 మంది మావోయిస్టులు మృతి చెందారు అనే వార్తలు ప్రసారమవడంతో భయం రెట్టింపైంది.అయితే శుక్రవారం కూంబింగ్ నిర్వహిస్తున్న జవానులలో కొందరికి వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురికావడంతో వారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా ఆదివారం సాయంత్రానికి బలగాలు ఆపరేషన్ ఆపివేసి వెనుదిరుగుతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో కర్రెగుట్ట కింద ఉన్న గ్రామాల్లోని ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారని చెప్పవచ్చు.అయతే ఈ ఆపరేషన్ నిలుపుదల చేసినట్టు ఎటువంటి పోలీసుల నుండి అధికారిక ప్రకటన విడుదల కాకపోవడం గమనార్హం.

### బాంబుల శబ్దం వింటుంటే భయమేస్తుంది : గంగా వెట్టి (కస్తూరిపాడు)



మా గ్రామానికి అతి సమీపంలో ఉన్న కర్రెగుట్ట పై గత 6రోజులుగా హెలీకాప్టర్లు తిరుగుతున్నాయి.అడపాదడపా తుపాకీ పేల్చిన శబ్దాలు, బాంబుల మోతలు వినబడుతున్నాయి.ఇల్లు దాటి బయటికి వెళ్ళాలంటేనే భయమేస్తుంది.మా గ్రామానికి ఏ ముప్పు వాటిల్లుతుందోనని క్షణం క్షణం భయం భయంగా బతుకుతున్నాము.పోలీసులు మా క్షేమం కోరి మమ్మల్ని గ్రామం దాటి బయటకు వెళ్ళొద్దని సూచించారు.అడవిలో అన్నలు ఎక్కడ పడితే అక్కడ ల్యాండ్ మైన్‌లు పెట్టారని జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.రోజుకు మూడుసార్లు హెలికాప్టర్ కనబడుతుంది. పేలుడు శబ్దాలు కూడా వినబడుతున్నాయి.మా గ్రామంలో తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల పదిమంది కలసి వాగుకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నాం.ఈ పరిస్థితి ఇంకా ఎన్నిరోజులు ఉంటుందోనని భయపడుతున్నాము.

# బిఆర్ఎస్ పోరు గర్జన

మొదటి పేజీ తరువాయి

నినాదాలు చేశారు. ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద మంచినీటి సౌకర్యం బట్టర్ మిల్క్ ఏర్పాటు చేశారు. ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన భారీ డీజే కు కెసిఆర్ పైన బీర్ ఎస్ పార్టీ పైన ఉత్సాహమైన పాటలకు కార్యకర్తలు పోటీపడి నృత్యాలు చేశారు.







వనమా సతీమణి వనమా పద్మావతి బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులతో కలిసి తన భర్తైన వనమా కు హారతులు పట్టి ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు.డప్పు వాయిద్యాలతో వందలాదిమంది కళాకారులతో వనమా గృహం నుండి ర్యాలీగా బయలుదేరారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు శ్రేణులంతా వనమా రాఘవ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నడిచాయి. ఇల్లందు క్రాస్రోడ్ వద్ద పెద్ద ఎత్తున బిఆర్ఎస్ సమూహంతో వనమా గులాబీ జెండా ఆవిష్కరించారు.ఇల్లందు క్రాస్ రోడ్ దగ్గర పెద్ద ఎత్తున గులాబీ జెండాలతో తోరణాలతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు.నియోజకవర్గ నుంచి బయలుదేరిన ప్రతి బస్సుకు కారుకు జై కేసీఆర్ జై కేటీఆర్ జై వనమా అంటూ స్టిక్కర్లు ఫ్లెక్సీలు అతికించి జై తెలంగాణ అంటూ నినాదాలతో బయలుదేరారు.బిఆర్ఎస్ శ్రేణులతో కళాకారులతో వనమా స్వయంగా నృత్యం చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అంటూ కేటీఆర్ కవిత హరీష్ రావు లను బి ఆర్ఎస్ పార్టీ బుల్లెట్లు అంటూ కార్యకర్తలు వనమా రాఘవ ఏర్పాటు చేసిన ఐదు ఓపెన్ టాప్ వ్యాన్లపై అగ్ర నాయకులు ప్రదర్శనగా పాల్గొన్నారు. కొత్తగూడెం పాల్వంచలో ఎక్కడ చూసినా గులాబీ పండుగ వాతావరణం నెలకొంది. కొత్తగూడెం నుంచి వరంగల్ సభకు 200 కిలోమీటర్లు దూరం ఉండటం వలన ప్రతి బస్సులో మంచినీరు పులిహోర ప్యాకెట్లు భోజన సదుపాయాలని వనమా రాఘవ బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు.బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం అవడంలో కొత్తగూడెం నియోజకవర్గ నుంచి వనమా రాఘవ క్రియాశీలక పాత్ర పోషించారు.మళ్లీ బిఆర్ఎస్ పార్టీ పునర్ వైభవం, కార్యకర్తల్లో జోష్ కనపడింది.ఏది ఏమైనా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలు నడుంబిగించారు.వనమా వయసు మీద పడినా నవ యువకుడిగా గత నెల రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తల్లో నాయకుల్లో సన్నాక సమావేశాలు నిర్వహిస్తూ సభ విజయవంత కోసం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# స్వర్గీయ బండ్ల భాస్కర్ జీవితం కార్మిక లోకానికే అంకితం

### లగడపాటి రమేష్ చంద్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** స్వర్గీయ బండ్ల భాస్కర్ జీవితం కార్మిక లోకానికే అంకితమైందని మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ అన్నారు. ఆదివారం బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ అల్ వెల్ఫేర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బండ్ల భాస్కర్ నాలుగో వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లాడపాటి మాట్లాడుతూ గణేష్ టెంపుల్ అడ్డా లో బావన నిర్మాణ కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకున్న వ్యక్తి బండ్ల భాస్కర్ అని కార్మిక నేతగా విశేష సేవలు అందించిన బండ్ల భాస్కర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు కార్మిక సంఘాల నేతలు గాజుల రామచందర్, గోవింద చారి , బండ్ల కృష్ణ, చందర్ చంద్రగిరి శ్రీనివాస్ గోపాల్, నరసింహారావు, రమణ, హఫీజ్, రజల్మియా పెద్ద ఎత్తున కార్మిక సంఘం నేతల పాల్గొన్నారు.

# ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముష్కరుల దాడిని ఖండించిన పాత్రికేయులు..





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ )–** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో భారతీయ టూరిస్టులపై ఉగ్రవాదులు జరిగిన మారణకాండకు నిరసనగా ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జయలక్ష్మి థియేటర్ వద్ద నుండి సెయింట్ మెరీస్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి భారత జై జై పాకిస్తాన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఉగ్రవాదం పై దుమ్మెత్తి పోశారు.ఈ సందర్భంగా ప్రజా ప్రెస్‌క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్ మాట్లాడుతూ భారతీయులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైనదని ఇస్లాం మతం శాంతిని కోరుకుంటుంది గాని ఉగ్రవాదానికి కాదన్నారు.ఉగ్రవాదాన్ని పాతర పెట్టే దిశలో ప్రతి భారతీయుడు నడుం బిగించి ఉగ్రవాదుల దారుణాన్ని ఖండించాలన్నారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదుల చేతిలో బలి అయిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరి కుటుంబాలు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, పాత్రికేయులు బజ్జూరి శ్రీనివాసరావు ( మనమే సాక్ష్యం) షేక్ ఖాసిం (అక్షరం) సున్నం శ్రీనివాసరావు ( పొలిటికల్ పవర్) మేకల ఉపేంద్ర (నినాదం) నీలం రాజేశ్వరి (ఇందూరి వార్త,మనం) ఎండి సాలార్ (ధ్వని) పరిటాల రాము, శివకృష్ణ (తెలంగాణ కేసరి) యార్లగడ్డ మణికంఠ, పండూరి కిరణ్ (ప్రజాస్ఫూర్తి) జూంజునూరి నాగరాజు, బొబ్బిలి రాకేష్(వార్త రేఖ)తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గులాబీ జెండా ఆవిష్కరణ

### బహిరంగ సభ భారీ సంఖ్యలో తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ )–** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండలంలోని గొల్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి ఆధ్యక్షులు మలకం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసారు.వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలకు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు,ప్రజలు తరలి వెళ్లారు.

# ప్రజావాణి రద్దు– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# జాన్ బి కుటుంబానికి కంచర్ల హరీష్ చేయూత

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** జూలూరుపాడు గ్రామానికి చెందిన షేక్ జాన్ బి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. జాన్ బి కుటుంబానికి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల హరీష్ చేయూతనిచ్చారు.జాన్ బి కుమారుడు బబ్లు (ఫోటో గ్రాఫర్)కు 25 కేజీల బియ్యాన్ని హరీష్ తన సహచర మిత్రుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాడుగుల నాగరాజు,ఎస్కే సమీర్,షేక్ మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల ఫలితమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్






**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు పెన్షన్ వస్తుందని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య అన్నారు. ఆదివారం విఠల్ రావు భవన్ నందు జరిగిన సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొమరయ్య నాయకత్వంలో సింగరేణిలో పనిచేస్తున్న 10000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఏఐటియుసి పోరాటాల ఫలితంగానే సింగరేణి ఉద్యోగుల గుర్తించారన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించామని, కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి వైద్యశాలలో చికిత్స అందే విధంగా జీవోను సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించామన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కూడా సింగరేణి క్యాంటీన్ లో అల్పాహారం అందే విధంగా సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం మాట్లాడుతుందన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ నిధులను జమ చేయలేదని ఆ విషయాన్ని సింగరేణి జిఎం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కోల్ ఇండియాలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే సమాన పనికి సమాన వేతనం అందిస్తున్నారని, సింగరేణిలో అందించడం లేదని ఈ విషయంపై ఏఐటీయూసీ నిత్యం పోరాటం చేస్తూనే ఉందనన్నారు. పోరాటాల ఫలితంగానే కార్మికుల హక్కులను సాధించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఏటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు రాజారాం, ఏఐటీయూసీ నాయకులు అజ్మీర కిషోర్, ఉప్పలయ్య, విజయ్ కుమార్, స్వరూప, సోమమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గర్జిస్తూ కదిలిన గులాబీ దళం








**ఇల్లందు నుండి కిక్కిరిసి బయలుదేరిన 20 బస్సులు**

**ఉదయాన్నే జండా ఆవిష్కరణ జరిపిన నేతలు**

**బస్సులో ప్రయాణించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో జరగతున్న బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ మహాసభకు గర్జిస్తూ ఇల్లందు శ్రేణులు బయలుదేరాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉదయం నుండే గులాబీ సందడి ప్రారంభమైది . ఉదయం 8 గంటలకే ప్రతి గులాబీ కార్యకర్త ఇళ్లపై జెండాలు ఎగరవేశారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీలోని ప్రధాన కూడళ్లలో గులాబీ జెండా ఆవిష్కరణ అనంతరం ఇల్లందు పట్టణంలోని జగదంబ సెంటర్ నందు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దిండిగల రాజేందర్ జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ జరిపారు. పార్టీ అధిష్టానం ఇల్లందు మండలంలోని వివిధ గ్రామాల గులాబీ కార్యకర్తలకు 10 బస్సులు ఏర్పాటు చేయగా పట్టణంలోని 24 వార్డులో కలిపి ఒక మరో 10 బస్సులను పార్టీ అధిష్టాన వర్గం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ ఇల్లందు పట్టణంలోని వివిధ వార్డుల్లో పార్టీ పతాక ఆవిష్కరణ జరిపారు. ఒక్కోబస్సులో 50 సీట్లను కేటాయించినప్పటికీ అధిక సంఖ్యలో కార్యకర్తలు రజిత ఉత్సవ సభలకు హాజరు కావాలన్న ఉత్సాహంతో బస్సులో నిలబడి ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం వారికి భోజనం సౌకర్యాలతో పాటు మంచినీటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు గడచిన ఎమ్మెల్యే శాసనసభ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా జరిగిన ఈ టీఆర్ఎస్ సభను అందరూ విజయవంతం చేయాలన్న దేశంతో ఇల్లందు పట్టణం నుండి 500 మంది కార్యకర్తలు అదేవిధంగా మండలం నుండి 500 కార్యకర్తలు తీసుకుపోవాలని ఉద్దేశంతో పార్టీ అధిష్టాన వర్గం వీరికి వాహన సౌకర్యాలు ఏర్పాటు చేసింది.ఆయన కూడా అధిక సంఖ్యలో కార్యకర్తలు బస్సుల వద్దకు చేరుకోవడంతో నాయకులు వారికి సీటు దీంతో కార్యకర్తలు నిలబడి వెళ్లారు. అంతేకాకుండా ప్రైవేట్ వాహనాలలో కూడా వేలాదిగా స్వచ్ఛందంగా సభకు తరలి వెళ్లారు.

# వరంగల్ సభతో తెలంగాణలో కాంగ్రెస్ జీరో అవుతుంది







**వరంగల్ సభకు తరలిన బిఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు**

**ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు**

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన కాపు సీతక్క**

**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్ ) –** వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జీరో అవుతుందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆదివారం వరంగల్ సభకు పార్టీ కార్యకర్తలతో సాదాసీదాగా ఆర్టీసీ బస్సులో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా రామవరం కేంద్రంలో, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో పార్టీ జెండాను టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏడాదిన్నర రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని, కేసీఆర్ పాలన వైపు ఆశగా చూస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అసత్యపు హామీలను ప్రజలు నమ్మి ఓట్లేసారని, నేడు ఆ విషయాన్ని గ్రహించారని తెలిపారు. ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్ ను గెలిపించడానికి ప్రజలు ఉన్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, జిల్లాకో కలెక్టరేట్, మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ సభకు బిఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు తరలి వెళ్లారు.

# కళాకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రాచీన కళలను ప్రోత్సహించే విధంగా కళాకారుల సంక్షేమానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాలకొయ్యతండాలో ఉప్పలపూడి రాము (డప్పు రాము) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుశీల విజయకుమార్ నాట్యాలయంను ఆదివారం ఉదయం కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో కళారంగం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటుందని, కళలకు చేయూతనివ్వడం సామజిక బాధ్యత అని అన్నారు. జానపద కళాకారులు సంప్రదాయంగా నృత్యాల్లో శిక్షితులవుతున్నారని కొత్వాల అన్నారు.ఈ సందర్భంగా కొత్వాల డప్పు రాముని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉప్పలపూడి రాము (డప్పు రాము), మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కళాకారులు పాకలపాటి రోశయ్య చౌదరి, ఎస్ కే గద్దర్ బాషా, షరీఫ్ బాబా, ఎస్ కే ఖాసీం, వీర మోహన్, పాతూరి రామ మోహన్ రెడ్డి, గోవర్ధన్, నవీన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పుప్పాల వెంకటేశ్వర్లు (బాబు), సిపిఎం నాయకులు తులసీరామ్, లక్ష్మి, సిపిఐ నాయకురాలు నాగమణి, రాంబాబు, ఉపేందర్, విజయ్, అరుణ, రంగమ్మ, మంగమ్మ, స్వరూప, తదితరులుహపాల్గొన్నారు.

# జమ్మూ-కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి బాధాకరం

**కొవ్వొత్తుల నిరసన ర్యాలీని చేసిన సెయింట్ పీటర్ చర్చ్, రుద్రంపూర్ సంఘం**

**పాల్గొన్న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చ్, సంఘంలో ఆదివారం ఆరాధన అనంతరం సెయింట్ పీటర్ చర్చ్ సంఘ కాపరి పి.అనిల్ కుమార్, సెక్రెటరీ రవి రత్నరాజుల ఆధ్వర్యంలో ఇటీవల జమ్మూ-కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదూల దాడిలో భారతీయులు నేపాల్ దేశస్తులు ఉన్నారని ఉగ్రవాదులు అన్యాయంగా పర్యాటకులను కాల్చి చంపారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి దాడులు చాలా బాధాకరమని అన్నారు. ఈ ర్యాలీలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, సంఘస్థులు పాల్గొన్నారు.

# లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి..

**లారీ తో పాటు.. ముగ్గురు వ్యక్తుల అరెస్ట్..**

**పట్టుకున్న గంజాయి విలువ 15 లక్షలు లారీ విలువ 20 లక్షలు.**





**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్ లో లారీలోంచి 30 కేజీల గంజాయిని హైదరాబాద్ కు చెందిన ఎస్ టి ఎఫ్ బి టీం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన మూడు సరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్ ఎక్కించుకొని భద్రాచలం తీసుకువచ్చాడు.ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై నాగరాజు మిగతా సభ్యులు కలిసి ఐ టి సి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా అందులో 30 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. డ్రైవర్ శివ తో పాటు గంజ్ ఒరిస్సా కు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ రూ 20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. డ్రైవర్ శివ గంజాయిని తీసుకొచ్చిన అర్జున్ మరో వ్యక్తి ప్రహ్లాదును గంజాయిని, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. గంజాయి పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ బీటీం ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, బీ టీం ఇంచార్జ్ ప్రదీప్ రావులు అభినందించారు.

# గిరిజన హస్తకళల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ

**గుల్లాకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుష్మిత కనేరి జిల్లా పర్యటన**

**నాయకపోడ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ యూనిట్ పరిశీలన, అభివృద్ధి మార్గదర్శకంపై చర్చ**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఆదేశాల మేరకు, జిల్లాలో గిరిజన సంప్రదాయ హస్తకళల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గుల్లాకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుష్మిత కనేరి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన చేపట్టారు.ఆమె ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను కలుసుకుని, గిరిజన హస్తకళల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శక ఆదేశాలు తీసుకున్నారు. తదనంతరం ములకలపల్లి మండలంలోని మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ యూనిట్ను పరిశీలించారు. ఇక్కడి గిరిజన కళాకారులు రూపొందిస్తున్న సంప్రదాయ హస్త కళాకృతుల తయారీని, నైపుణ్యాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. యూనిట్ పరిశీలన అనంతరం, సుష్మిత కనేరి కలెక్టర్ జితేష్.వి.పాటిల్ తో గిరిజన కళాకారుల నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ లింకేజ్, ఉత్పత్తుల బ్రాండింగ్, ప్రాచుర్యం కోసం తీసుకోవలసిన చర్యలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంపదను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడానికి కలెక్టర్ ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపిఎం (ఫామ్), డిఆర్ డిఓ కార్యాలయం, హరి కృష్ణ, జె డిఎం, ఐటిడిఏ, అంజన్, నాయకపోడు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మాదారం, పాల్గొన్నారు.

# కబ్జాదారుల గుప్పిట్లో కొత్తగూడెం పురపాలక సంఘం ?

**అటకెక్కిన పురపాలన**

**అంతా నా ఇష్టం అంటున్న కబ్జాదారుడు**

**రూల్స్ గీల్స్ జంతా నహీ**

**దర్జాగా మున్సిపల్ రోడ్డు కాలువ ఆక్రమణ**

**ఇప్పుడే పురుడు పోసుకున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తప్పని కష్టాలు**





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కబ్జాదారుల గుప్పిట్లో కొత్తగూడెం పురపాలక సంఘం ... అటకెక్కిన పురపాలన...రూల్స్ గీల్స్ జంతా నహీ...దర్జాగా మున్సిపల్ రోడ్డు కాలువ ఆక్రమణ లు చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు సఫాయి బస్తీ లో 6 -12-116 ఇంటి యజమాని పురపాలక అనుమతి లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేస్తు మున్సిపల్ డ్రైనేజీ కాలువ ,మున్సిపల్ రోడ్డు ఆక్రమించి భవన నిర్మాణం చేస్తున్నాడు. దీనిపై స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సఫాయి బస్తీ లోని సదర్ ఇంటి యజమాని 18 అడుగుల రోడ్డు మీద నుంచి స్లాబ్ వేసి ఆ రోడ్డు విస్తీర్ణం ఆరు అడుగులకు తగ్గించి ఇంటి స్లాబు వేయడమెంటని ఇంటికి మెట్లు కూడా మున్సిపల్ డ్రైనేజీ ఆక్రమించి కట్టడమెంటని ప్రజల ప్రశ్నిస్తున్నారు. సదరు యజమాని పాత ఇల్లు రిపేరు అని మొదలు పెట్టి మూడు అంతస్థుల భవన నిర్మాణం చేయడం అధికారుల నిర్లిప్తతత వ్యక్తమౌతుందని ప్రజలు వ్యక్యానిస్తున్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇంత అక్రమం జరుగుతుంటే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారలు వార్డు ఆఫీసర్ ల వ్యవస్థ కలిగిన కొత్తగూడెంలో అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. పురపాలక పదవీ సమయం ముగియడంతో కౌన్సెలర్ ల పర్యవేక్షణ లేదు.. పురపాలన అంతా వార్డు ఆఫీసర్ ల చేతుల్లోకి వెళ్లింది. వార్డు ఆఫీసర్లు క్రొత్తగా రిక్రూట్ అయినవారికీ పురపాలన మీద అనుభవం లేదు. మరి ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ లేకపోవడంతో ఇంఛార్జి కమిషనర్ గా పాల్వంచ కమిషనర్ కు పాల్వంచ కొత్తగూడెం రెండు మున్సిపాలిటీ ల బాధ్యత అప్పగించడం వలన అక్రమార్కుల ఆటలు సాగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికయినా మున్సిపల్ కమిషనర్ ఈ విషయంలో దృష్టి సారించి వార్డు లోకి 108 అంబులెన్స్ రావాలన్న,ఫైర్ ఇంజిన్ రావాలన్నఇతరత్రా వాహనాలు రావాలన్న ఇప్పుడు వీలు లేదని సదరు ఇంటి యజమాని భవన నిర్మాణ అనుమతి ని పశీలించి ఆక్రమణలు తొలగించి ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# 420 హామిలతో ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్







**త్వరలోనే రేవంత్ సర్కారుకు ప్రజలు బుద్ధి చెబుతారు**

**ఎన్ని కుట్రలు చేసిన వరంగల్ రజతోత్సవ వేడుకలను ఆపలేరు**

**చంద్రుగొండ మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి**

**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)-** అమలు కాని 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను రేవంత్ సర్కారు మోసం చేసిందని మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి ఆరోపించారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ 25 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల పార్టీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, వెళ్ళకుండా బస్సులను నిలుపుదల చేయడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ లో ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకలకు మండలం నుంచి కార్యకర్తల అభిమానులు భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం జన సమీకరణాన్ని చూసి ఓర్వలేక సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకున్న బస్సులను అధికార మదంతో ఆర్టీవో అధికారులతో నిలిపివేయడం హేయమైన చర్య అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన జన సమీకరణను ఆపలేరన్నారు. ఈ 16 నెలల్లో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని. దానికి సాక్ష్యం ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, మండల నాయకులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, నరుకుల్ల వాసు, మద్దిరాల చిన్న పిచ్చయ్య, కేలోతు శ్రీనివాస్ నాయక్, భూపతి శ్రీనివాసరావు, చాపలమడుగు రామరాజు, పాండ్ల అంజన్నరావు, గాదె లింగయ్య, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మండల యువజన మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, పోశం హనుమంతురావు, గ్రామ శాఖల అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, కళ్ళెం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, జానకి రాములు, ఎస్డి యాకూబ్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఎస్ఆర్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బృందం..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** వరంగల్ కల్వకుర్తి గ్రామంలో బిఆర్ఎస్ రథసారథి తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజితోత్సవ మహాసభకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మండల నాయకులతో కలిసి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించి ఉద్యమ బాట పట్టి సకల జనుల సమ్మెతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన కెసిఆర్ 2028వ సంవత్సరంలో మరలా ముఖ్యమంత్రిగా చూడటం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొట్లాడు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పొద్దుపోని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ప్రజలను మోసగించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ధారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, జమేదారు బంజర్ మాజీ గ్రామ సర్పంచ్ పాశం సుగుణ ప్రసాద్, తెలంగాణ ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శీను, మైనారిటీ నాయకుల అబ్దుల్ జిన్నా, బీసీ సంఘం నాయకుడు పాకనాటి శ్రీనివాసరావు,తాళ్ల వెంకటేశ్వరరావు,పిట్టల లాలు, కూకలకుంట రవి, పానుగంటి గణేష్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ సభకు తరలిన యువత





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభకు ఖమ్మం నుండి యువత తరలి వెళ్లారు. బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం నగర అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో రూపొందించిన టి షర్టులను మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, లింగనబోయిన లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహనాలను అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ వజ్రోత్సవ సభకు యువత స్వచ్ఛందంగా భారీ స్థాయిలో తరలివస్తున్నారని తెలిపారు. ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని వారి ఉత్సాహం చూస్తే అర్థమవుతుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖమ్మం నగర ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ సురేష్ నాయక్, బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, నగర యువజన విభాగం టూ టౌన్ కన్వీనర్ కొమ్ము విజేత తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు జెండా ఊపి బస్సుల్ని ప్రారంభించారు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ రజతోత్సవ సభకు వెళ్లే బస్సులను గులాబీ జెండా ఊపి ప్రారంభించారు.ఎంపీ రవిచంద్ర ఇల్లందు నియోజకవర్గం బయ్యారం సమీపాన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో నిండి ఉన్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తదితర ప్రముఖులు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాల్లి వర్థిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్థిల్లాలి","జోహార్లు జోహార్లు అమరవీరులకు జోహార్లు"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి పువ్వాడ





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పు వ్వాడ అజయ్ కుమార్ ఆదివారం 57,21,41,34,46 డివిజన్ల నందు జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభకువెళు ళ్ళబస్సులర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

# శభాష్ జ్యోతి శిరీష...

**-గ్రూప్ 1, 5 ఉద్యోగాల విజేత జ్యోతి శిరీషకు సత్కారం..**
**-తలసిమియా, సిక్కిల్ సెల్ పూర్తి చికిత్స నిర్వహణ బాధ్యత నాదే.:: డాక్టర్ కూరపాటి ప్రదీప్ వెల్లడి...**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
యాభైసార్లు రక్తంఎక్కించుకుని. ఒకవైపు తన వ్యాధిని నయం చేసుకుంటూనే మరోవైపు సర్కారీ కొలువు కొట్టాలని సంకల్పంతో భీష్మంచుకొని తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్న ఖమ్మం జిల్లా యువతి జ్యోతి శిరీష అందరికీ ఆదర్శప్రాయురాలని ప్రముఖ చిన్న పిల్ల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు.. రక్తహీనతలు బాధపడుతూ ఒకవైపు తన ప్రాణాలకే గ్యారెంటీ లేని తరుణంలో మొక్కవోని దీక్షతో సర్కారీ కొలువు కొట్టాలని లక్ష్యంతో రేయింబవళ్ళు పుస్తకాలతో కుస్తీ పట్టి గ్రూప్ వన్ లో ర్యాంకును సాధించి ఏకంగా 5 సర్కారు కొలువులను కొట్టిన జ్యోతి శిరీష ఖమ్మం జిల్లా యువతి కావడం మన ఖమ్మం జిల్లాకే గర్వకారణమని ఆయన అన్నారు.. నిరుపేద కుటుంబంలో జన్మించి బాల్యదశ నుంచి సికిల్ సెల్ రక్తహీనతతో కూడిన వ్యాధితో బాధపడుతూ 50 సార్లు రక్తం ఎక్కించుకొని తన ప్రాణాలను వైద్యుల చేత కాపాడబడుతూ నేడు 5 సర్కారీ కొలువులను కొట్టిన విజేతగా నిలిచిన జ్యోతి శిరీష యువతకు ఆదర్శప్రాయురాలని ఆయన అన్నారు. ఇక నుంచి జ్యోతి శిరీష వైద్య చికిత్స అంశంలో తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్తి వైద్య ఖర్చులతో పాటు మందులను కూడా ఉచితంగా అందిస్తానని ఆయన అన్నారు.. అనంతరం సన్మాన గ్రహీత జ్యోతి శిరీష మాట్లాడుతూ.. అత్యంత ప్రమాదకరమైన సికిల్ సెల్ వ్యాధితో తాను బాధపడుతూ.. అనేక సందర్భాలలో తాను ఈసమాజాన్ని చూస్తానో లేదో అని భయాందోళనలతో.. మరోవైపు ప్రభుత్వ కొలువులను కొట్టాలనే అకుంఠిత దీక్షతో తాను గ్రూప్ 1 లో ర్యాంకును సాధించి, ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను పొందడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆమె అన్నారు.. తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియతో బాధపడుతున్న అనేకమంది చిన్నారులకు ప్రాణాలు నిలుపుతున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ వైద్య సేవలు మాటల్లో వర్ణించలేనివని ఈ సత్కారం తనకెంతో బాధ్యతను పెంచిందని ఆమె అభివర్ణించారు. తనది ఖమ్మం జిల్లాలోని మిట్టపల్లి గ్రామం. అని, తన తండ్రి సుతారీ మేస్త్రి, అమ్మ శారదమ్మ వ్యవసాయ కూలీ అని, . చెల్లి స్పందన డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉందని, చిన్ననాటి నుంచి నాకు చదువు కోవడమంటే చాలా ఇష్టం అని, ప్రైవేటు స్కూళ్లలో చదివే స్థోమత లేక గురుకుల పాఠశాలల్లో చదువుకున్నానని, ఆపై డిగ్రీ సార్వత్రిక విద్య ద్వారా అభ్య సించానని, ఉస్మానియాలో పీజీ చేసిన తర్వాత టీటీసీ, బీఈడీ చేసి సివిల్స్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యానని , వరుసగా విద్యార్హతలు పెంచుకుంటూ పోయానని అనిపిస్తున్నా...కూడా నా విద్యాజీవితం అంత సులువుగా ఏమీ సాగ లేదని, తాను సికిల్ సెల్ ఎనీమియా (తీవ్ర రక్తహీనత) బాధితురాలిని అని, ఆరో తరగతిలో తనకీ సమస్య ఉందని వైద్యులు నిర్ధారించారన్నారు.. తరచూ రక్తం తగ్గిపోయి కాళ్లు, చేతులు వాపు వచ్చేవని, దానికితోడు తలనొప్పి, ఎముకల మధ్య సూదులతో గుచ్చినట్టు బాధ. ఇవన్నీ పంటి బిగువన భరిస్తూనే చదివానని. ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చిందని. ఇప్పటివరకూ దాదాపు యాభైసార్లు రక్తం ఎక్కించారంటే నా పరిస్థితి అర్థం చేసు కోవచ్చునని ఆమె అన్నారు.. తమది రెక్కాడితేకానీ డొక్కాడని కుటుంబం అని నా అనారోగ్యం నాకు .నా స్నేహితులు, బంధువుల నుంచి అవమానాలను తెచ్చి పెట్టాయని, అయినా కూడా అమ్మా నాన్నలు నన్ను ప్రోత్సహించేవారు అని చెప్పారు.. . కూలి పనులు చేస్తూ.. నా వెన్నంటే నిలిచారని, చదువయ్యాక శిక్షణ తీసుకుంటూ సివిల్స్ ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి..విజేతగా నిలవాలని కసితో చదివానని. ఈ క్రమంలో ఓ స్నేహితుడు, మేనమామల సాయాన్ని మర్చి పోలేను అని చెప్పారు. . నిజానికి గతేడాది గ్రూపు-4 ఉద్యోగానికి ఎంపికయ్యానని, అదే సమయంలో గురుకుల టీచర్ (టీజీటీ) ఫలితాల్లో ర్యాంకు రావటంతో దాన్ని కాదనుకుని దానవాయిగూడెం బీసీ గురుకులంలో ఉపాధ్యాయినిగా చేరాను అని, మూడు నెలల తర్వాత, గత అక్టోబరులో %ణూజ% ఫలితాలు వెలువడటంతో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ని అయ్యాను అని అన్నారు.. . ప్రస్తుతం వైరా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నానని. ఈ ఏడాది మార్చిలో ఐసీడీఎస్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాను అని, తాజాగా గ్రూపు-1 ఫలితాల్లో 450.5 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 604వ ర్యాంకు సాధించానుఅని, ఎస్సీ జనరల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు, ఎస్సీ మహిళల కోటాలో ఏడో ర్యాంకు దక్కించుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. అలాగని దీనితో ఆగిపోనని, సివిల్స్ సాధించడమే లక్ష్యం అని, ప్రస్తుతం వైద్యుల సూచనలతో నా ఆరోగ్యం కూడా కుదురుకుంది అని చెప్పారు. నా విజయం కొంత మంది ఆలోచనలనైనా మార్చాలని, వారిలో మార్పునకు కారణ మవ్వాలన్నదే నా ఆశ అని ఆమె అన్నారు.. ఈ సన్మాన కార్యక్రమంలో మోతిలాల్, నసీర్ , సిరాజ్, వంశీ పాల్గొన్నారు..

# బహిరంగ సభకు భారీ వాహనాలు..

## -జెండా ఊపి ప్రారంభించిన పోట్ల కవిత



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
వరంగల్ జిల్లా ఎలకతుర్తి సమీపంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరిలినారు.జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు నేతృత్వంలో మండల నలుమూలల గ్రామలకు సైతం వాహనలు(కార్లు) ఏర్పాటు చేయటంతో వందలాది మంది కార్యకర్తల మధ్య ఆపార్టీ జెండాను ఎగురవేసి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసారు.నలుమూల నుండి వచ్చిన సుమారు 40 వాహనాలను తనికెళ్ళ సమీపంలోని వడిష డాబా వద్ద కొంతసేపు ఆపిన తరువాత మాజీ జడ్పీటిస సభ్యులు పోట్ల కవిత పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. టి ఆర్ ఎస్(బి అర్ ఎస్)పార్టీ ఆవిర్భవించి 25 ఎడ్లు గడుస్తున్న సందర్భంగా రజతోత్సవ%శీ% కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా లోని ఎలకత్తూర్తి సమీపంలో నిర్వహించే బారి బహిరంగ సభకు తరలిన నాయకులు పోగుల శ్రీను,కిలారు మాధవరావు, పాసంగులపాటి శ్రీను, అద్దంకి చిరంజీవి,ఎక్కే సొందుమియ,ఖాదర్,ప్రకాశ్ ,రాంబాబు,కొవిన్నీ గోపాల్ రావు,కొమ్ము ఇసాక్,చింతనిప్పు బాబు,వెంకట రెడ్డి,లాలయ్య,భాస్కర్ రావు ఉన్నారు.

# 30వ డివిజన్‌లో ఉచితంగా పచ్చడి మామిడి కాయలు పంపిని



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం మూడవ పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివ కుమార్ వారి శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ఉచితంగా పచ్చడి మామిడి కాయలను 950 కుటుంబాలకు పంపిని చేశారు . ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీను , దారావత్ శివ , కమల వేణు , పిల్లలమరి సతీష్ , మహిళా యూత్ సభ్యులు స్పందన , కొత్త జ్యోతి , మమత , యామిని , శిరీష , ఉష , స్వప్న తదితరులు పాల్గొన్నారు .



# చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలి

**-మేడే సాక్షిగా సమస్యల పరిస్కారం కోసం ప్రతిని పూనుదాం**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ కార్మికులదినం మేడే సందర్భంగా పేదలు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం,కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతిని పూ నాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం శిలువేరు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆర్టీసీ యూనియన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమాం ేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరా వు మాట్లాడుతూ,కార్మికులు,పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేన ని,వారికి అనేకహక్కులు,సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు.కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక సిపిఐ పోరాటం ఉందన్నాసారు.గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని,హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడు తోందని దీనిని



గ్రామీణ కార్మికులు,ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు.మేడే సందర ్భంగా అన్ని గ్రామాల్లో,కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరవ ాలని,సదస్సులు ,సమావేశాలు,ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వం రావు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం,తలారి రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఊట్ల రామకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ,జల్లా బ్రహ్మం, నరసింహారావు,నాయకర్,పొన్నవెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గామ్ ప్రాంతంలో ఉగ్రవాదుల చర్యకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం బోనకల్ లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరపడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కాల్పుల్లో గాయపడి మృతి చెందిన యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపందుల చర్య అని అన్నారు. భారత సైనికుల వేషధారణలో దొంగ చాటుగా వచ్చి అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు తెల్లాకుల శ్రీను, గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు భూములకు విద్యుత్‌కు అటవీ అనుమతులు ఇప్పించాలి..

**-వైరా నియోజకవర్గం ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం)వినతి.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 27) అటవి హక్కులు ఉండి విద్యుత్ సౌకర్యం మంజూరైన గిరిజనల పోడు భూములకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వటానికి అటవీ శాఖ ద్వారా అనుమతులు ఇప్పించాలని కోరుతూ పోడు రైతులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఆర్వోఎఫ్ఆర్ హక్కులు కలిగి ఉన్న రైతులు తమ పోడులో పంట రక్షణకు బోరు బావులు తీయించుకున్నారని, విద్యుత్ శాఖకు డీడీలు చెల్లించి కలెక్షన్ కూడా మంజూరు చేయించుకున్నట్లు వినతిలో తెలిపారు. పోడులో విద్యుత్తు లైన్ వేయటానికి తప్పనిసరిగా అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారని దీనికి అటవీశాఖ అనుమతులు లెక్కించేలా కృషి చేయాలని పూజారులు ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనుమతులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి కె నరేంద్ర, పోడు రైతులు రాఘవులు, బాపనయ్య, బాలకృష్ణ, నిర్మల, పుతిలి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మనోన్మాద పాలన నడుస్తుంది..

**-ప్రజాపోరాటలతో సిపిఐ బలోపేతం..యర్రా బాబు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




దేశంలో మతోన్మాద పాలన నడుస్తుందని బిజెపి అధికారం లోకి వచ్చాక అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడితో దేశ ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు యర్రబాబు అన్నారు.మండలంలోని తుమ్మలపల్లి గ్రామ శాఖ మహా సభను బొడ్డుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎర్రబాబు హాజరై మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామాల రూపురేక మారలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ నాయకులు ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన విషయం గుర్తు చేస్తు గ్రామాలలో సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధుల సమయంలో చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయటంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని చెప్పేది ఒకటి చేసేది మరొకటని ఎద్దేవా చేశారు.మనకు అధికారం వున్న లేకున్నా ప్రజల మధ్యనే వుండాలని ప్రజా పోరాటాల ద్వారా సిపిఐ పార్టీ బలోపేతానికి దోహద పడుతుందని గ్రామాలలో పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పీవీ రావు,మాజీ ఎంపీటీసీ ఎస్కే సైదులు, గడల శ్రీనివాసరావు, బోనపల్లి రాజ,కోటేశ్వరరావు,యర్రా వెంకన్న,సీతారాములు,దేవాళ్ళ నరేష్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు కదిలిన గులాబీ దండు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు పెనుబల్లి మండలం నుండి గు లాబి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి వివిధ రకాల వాహనాలలో భారీ బహిరంగ సభకు గులాబీ పార్టీ నాయ కులు కార్యకర్తలు తరాలరు. కోటగిరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామంలో గులాబీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటగిరి సుధాకర్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలు కారు గుర్తుకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం జై బిఆర్ఎస్,జై కెసిఆర్,జై కేటీఆర్ నినాదాలతో ఉత్సాహంగా కార్యకర్తలు రజతోత్సవ సభకు సభకు బయలుదేరారు. బయ్యన్నగూడెం, గణేష్ పాడు, తుమ్మలపల్లి,కుప్పెన కుంట్ల, కారాయి గూడెం, ఉప్పల చిలక, భువన్నపాలెం, ఇతర గ్రామాలలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసి రజిత ఉత్సవ సభకు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యారగర్ల.పిచ్చయ్య మృతికి సంతాపం తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల. హనుమంతరావు పితృ మూర్తి యరగర్ల. పిచ్చయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్.కోటేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,నవీన్ రఘునాథపలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ కొవ్వొత్తుల ర్యాలీ

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ న ఆదివారం నిర్వహించారు. అక్కడి సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై చౌరస్తా చుట్టూ తిరిగిన అనంతరం కొవ్వొత్తులు ఒక దగ్గర ఉంచి మృతులకు నివాళులర్పించారు. అలాగే తొలుత పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలపై ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, ఐఏఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, బానోతు రాంకోటి , సిపిఐ మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్ , దండి రంగారావు, వెన్నం భాస్కర్, శాబాద్ పెద్ద సైదిరెడ్డి, బియ్యాల రాజు, బుద్ధి రాధాకృష్ణ, వెంపటి రాము, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, మేళ్లచెరువు సాయి, సురేష్, నరేశ్, అక్కినపల్లి దేవయ్య, రెబ్బగొండ్ల గోపి, చింతల ఉదయ్, కొక్కు రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన కార్యకర్తలు అభిమానులు..



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం జరిగిన టిఆర్ఎస్ మహాసభకు ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కేసీఆర్ అభిమానులు,సామాన్య ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆన్తోటి అచ్చయ్య . తీర్థాల చిదంబరరావు. బానోతు రవి. జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్. లాకావత్ బీమా. ఆదూరు ప్రసాద్ ఆధ్వర్యంలో వందలాదిమంది ప్రత్యేక బస్సులు కార్లలో ప్రయాణమై వరంగల్ సభకు తరలి వెళ్లారు.

## భూ భారతి పోర్టల్ పై అవగాహన సదస్సు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నేడు 28 సోమవారం నాడు స్థానిక వేంసూరు రోడ్డు మెట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఆపోజిట్ లో ఉన్న రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుంది.

ఇట్టి అవగాహన సదస్సు కార్య్ర కమమునకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , సత్తుపల్లి శాసనస భ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు ఆర్డీవో బి.రాజేంద్ర గౌడ్ హాజరు అవుతున్నారు కావున మండలంలోని ప్రజా్ర పతినిధులు, రైతు సంఘ నాయకులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరడమైనది అని సత్తుపల్లి తహసిల్దార్ వారు ప్రకటనలో తెలియజేశారు.

## పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి

**– టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేస్తుందని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సిఫార్సు మేరకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23మంది లబ్ధిదారులకు రూ.6.93 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం అపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. పేదలకు సీఎంఆర్ ద్వారా సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరు లక్ష్మీనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతు నారాయణ, కాంగ్రెస్ నాయకులు సాదినేని రాంబాబు, కన్నీటి సురేష్, బోయినపల్లి మురళి, గొడుగు కృష్ణ ఏసుపోగు యేలియేలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిపోలుకు చెందిన తన్నీరు రవికుమార్(34) ఆర్థిక ఇబ్బందులు తాళలేక సత్తుపల్లిలోని వేంసూరు రోడ్డులో గల ఓ లాడ్జిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు తిరుణాలలో కీ చైన్లు అమ్మడం టాటూ వేయడం పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు కావడంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య లక్ష్మీ తిరుపతమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఛలో ఎల్కతుర్తి

**-కేసీఆర్ మహా భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి**

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు**








**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 27 :**

సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదేశాలు మేరకు మండల పరిధి చెన్నూరు గ్రామంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ముందుగా రజతోత్సవ మహా బారీ బహిరంగ సభ లో బాగంగా బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు అందులో భాగంగా టపాసులు కాల్చి జై కేసీఆర్ జై కేటిఆర్ జై సండ్ర నాయకత్వం వర్ధిల్లాలంటూ భారీ నినాదాలు చేశారు అనంతరం 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల తో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు కేసీఆర్ రజతోత్సవ బారీ బహిరంగ సభ కు పయనమయ్యారు అనంతరం పాలెపు మీడియాతో మాట్లాడుతూ మండలం నుండి సుమారుగ 3000 మంది ఈ సభకు హాజరు అవుతున్నారని తెలిపారు మరల ఎన్నికలు ఇప్పుడు జరిపిన కూడా కే సీ ఆర్ వైపే ఓటర్లు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గత ఏడాదిన్నర పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూడా వచ్చి కే సీ ఆర్ ప్రసంగం ఏమి చెపుతారో అని శ్రద్ధగా వింటారని ఆయన జోస్యం చెప్పారు ఈ కేసీఆర్ మహా బారీ బహిరంగ సభ వల్ల దేశ రాజకీయా చరిత్రే మారి పోతుందని పాలెపు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలెపు రామారావు మాజీ యం పీ టీ సీ సభ్యులు జినుగు శ్రీనివాసరావు చింతలపాటి చెన్నారావు మాదల వెంకటయ్య మాదల రవి మోర్తాల పిచ్చిరెడ్డి శీలం రామిరెడ్డి పసుమర్తి వెంకటి కంచపోగు లచ్చయ్య కంచ పోగు కాటయ్య చాట్ల ప్రభాకర్ రావు లక్ష్మయ్య కంచపోగు వెంకటి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## "ఆశ్రమ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం"

**-పూర్వ విద్యార్థుల కలయిక ఒక మంచి స్నేహానికి గుర్తు ఉండిపోతుంది**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 27)సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ లపల్లి గ్రామం(శాంతినగర్) ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను,జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.చాలాకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న వారంతా ఒకరునొకరు ఆలింగనం చేసుకుని,ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాఠశాల ప్రాంగణంలో రోజంతా కాలం గడిపారు.పదో తరగతి పాసై 20 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని,విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారికి చదువులు నేర్పిన ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఆనాటి ఉపాధ్యాయులు పోతన పోయిన ముత్తయ్య ,జి. మాధవరావు, పూర్ణచంద్రావు,రంగయ్య,పెద్ద రమేష్ బాబు, అంజయ్య,జి వెంకటేశ్వర్లు,రంగయ్య,కరుణమై, ప్రఫుల్ల, ఉషారాణి, సత్యనారాయణ మాట్లాడుతూ...తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకోని ఈ ఆత్మీయ కలయిక వేడుకకు ఆహ్వానించి సత్కరించడం మరపురానిదన్నారు.ఈకార్యక్రమంలో 2004-2005 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు ఆవుల వెంకట్రావు, పృథ్వీరాజ్,ప్రసాద్,వీరకుమార్, హరిదాస్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడులపై నిరసన జ్వాలలు

**-మధిర సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదు చర్యలను ఖండిస్తూ బైకు ర్యాలీ**

**- సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

పర్యాటక కేంద్రమైన పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా ఆదివారం మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదం మతోన్మాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ బైక్ ర్యాలి నిర్వహించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులందరూ ద్విచక్ర వాహనాల పై ర్యాలీగా ట్యాంక్ బండ్ నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా ఆత్కూర్ రింగువరకు తిరిగి ఫ్లైఓవర్ మీదుగా నందిగామ రోడ్డు, తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని ఆ తీవ్రవాదులు చేసే దాడిలో అమాయకులైన ప్రజల ప్రాణాలు కోల్పోయారని ఇకనైనా ఇటువంటి చర్యలు ఆపకపోతే ఏదో ఒక రోజు ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం కనుమరుగవటం ఖాయమన్నారు.ఈ కార్యక్ర మంలో 100 కు పైగా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోవాలి

**-తోట దేవి ప్రసన్న**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**



కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్నటు వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోవాలని కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పిలుపునిచ్చారు.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశం లో తోట దేవి ప్రసన్న మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పథకాలను అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సినటువంటి బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులదేనన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చేసింది ఆవగింజ అయితే చెప్పుకున్నది సొర చేపంత అని ఆమె విమర్శించారు. ప్రజా ప్రభుత్వము ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తప్పించి ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించి తీసుకొచ్చినటువంటి పథకాలను, ప్రభుత్వ పాలన గురించి ప్రజాక్షేత్రంలో చెప్పాల్సినటువంటి బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దివ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా, బ్లాక్, మండల్ టౌన్ అధ్యక్షురాలు కళ్యాణి ఎల్, పొదిలి జ్యోతి, బోడదివ్య, పందాల సరిత, బండ్ల రజిని, గుగులోతు కమలమ్మ, బర్ల నాగమణి, సున్నం లక్ష్మి, బురుగు పద్మశ్రీ , శ్రీలక్ష్మి నాగోలు, గుర్రం సుశీల, జయసుధ, బడుగు కృష్ణవేణి, సౌజన్య కాపర్తి, భూక్య సుగుణ, వసంతల రాజేశ్వరి, ముష్టి శిరీష, దారా సావిత్రి, కోరి విద్య, విజయలక్ష్మి, రాజేశ్వరి వి, పార్వతి, కళ్యాణి వసంతాల, సత్యమ్మ కొమరెల్లి, ధారావత్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లిన పార్టీ నేతలు

**-జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన గిరిబాబు,సత్యనారాయణ**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25ఏళ్లు పూర్తి చేసుకున్న సంద ర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభకు మండల కేంద్రం నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.సభకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ర్యాలీని భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ యల్లంకి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు,సొసైటీ డైరెక్టర్ లకావత్ హేమ్లా,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 119వ "మే"డే పోస్టర్ ఆవిష్కరణ..మేడే పిలుపు..టియుసిఐ

## -పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టండి.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




(సింగరేణి కారేపల్లి ఏప్రిల్ 27)మండల పరిధిలోని ఆదివారం జరిగిన ఒక సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో 139వ మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా టియుసిఐ కారేపల్లి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జోగ నాగేశ్వరరావు ధరవత్ సక్రు మాట్లాడుతూ..భారతదేశంలో 47 కోట్ల మంది శ్రమ జీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత,తగిన వేతనాలు అందుతున్నాయన్నారు.మిగతా 40 కోట్ల శ్రమ జీవులకు సరిపడా వేతనాలు,జీవనభద్రత లేదన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి,అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్,సమాన పనికి సమాన వేతనం కోసం,ఉద్యోగ,సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని,పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు రాములు రామయ్య శ్రీనివాస్ కారేపల్లి కామేపల్లి కమిటీ అధ్యక్షులు జోగ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

**-ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం మండల కమిటీ**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**



మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేసారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్యని అన్నారు. ఈ ఉగ్రదాడి యావత్ భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిందన్నారు.పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో ఇరవై ఎనిమిది ప్రాణాల్ని కోల్పోయారని, దింతో కేంద్ర రక్షణ వ్యవస్థలో లోపాలు బహిర్గతం అయ్యాయన్నారు. ఈ ఉగ్ర దాడికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఉగ్ర దాడిలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మండల కమిటీ సభ్యులు భానోత్ ఈశ్వర్, పార్టీ శాఖ సభ్యులు బిచ్చు, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కలబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలంసత్యనారాయణ రెడ్డి రాజకీయ పాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సత్తుపల్లి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారంజరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ప్రకటించాలనిఅన్నారు. ఆ జాబితా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరికి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కాటాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే కాటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ళ చిరంజీవి, కండి సత్యం, చెమట విశ్వనాథం, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

# మత్స్యసహకార సంఘం అభివృద్ధికి భద్రు ఎనలేని కృషి ..

**-మండల కార్యదర్శి కె నరేంద్రర్**

**-దుబ్బతండా గ్రామంలో లావుద్యా భద్రు సంస్మరణ సభ..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 27)మండల పరిధిలోని దుబ్బతండా గ్రామంలో మత్స్యసహకార సంఘం 2011 నుండి అమరజీవి లావుద్య భద్రు కృషితో అభివృద్ధి పథంలో నడుస్తుందని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు.ఆదివారం దుబ్బతండాలో జరిగిన భద్రు సంస్మరణ సభ మత్స్యసొసైటీ అధ్యక్షులు గుగులోత్ వీరు అధ్యక్షతన జరిగింది.ముందుగా భద్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఈనెల 24వ తేదిన భద్రు మృతి చెందటం కుటుంబానికే కాక అందరిని కలచి వేసిందన్నారు. అందరు కలివిడిగా ఉంటూ ఎవరుకు కష్టమొచ్చినా తానున్నానంటు ముందే భద్రు మనలను శాశ్వతంగా విడిచి పోవటం బాధకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉందామన్నారు. ఈకార్యక్రమంలో మత్స్యసహకార సంఘం ఉపాధ్యక్షులు బానోత్ బావుసింగ్, ప్రధాన కార్యదర్శి బానోత్ హనుమా, సభ్యులు బానోతు లక్ష్మన్, బాలాజీ, పాల్తియా లాలు, బానోత్ రమేష్, భానోత్ శ్రీరాములు, బావుసింగ్ పాల్గొన్నారు.

# గిరిజన హిందువులపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**- బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ జ్యోతి**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో చర్చి నిర్మాణ సమయంలో అక్కడికి వెళ్ళిన గిరిజన హిందువులైన బానోత్ కళ్యాణ్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య కుమారులపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆదివారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీసులు విచారించే సమయంలో క్రైస్తవులు గిరిజన హిందువులపై దాడి చేయడమే కాకుండా, చర్చికి అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. హిందువులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు తేజావత్ బాబు, విహెచ్పి నాయకులు స్వామి, బానోతు శ్రీను రాంబాబు , బానోతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

## -జిల్లా పి సి సి అబ్జర్వర్లు శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావు

## -మొన్న జరిగిన ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు ,అభిమానులకు ధన్యవాదాలు

## – జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) :**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులతో ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు హాజరయ్యారు .ము ందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు .గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశంలో ,గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మన జిల్లా నుండి అత్యధిక స్థానాలు అందించిన శ్రేణులకు పేరు,పేరున దన్యవాదాలు తెలిపారు, అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర చేనేత, హస్త కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొండపాటి వేంకటేశ్వరరావు,పి సి సి అదికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం,సిటీ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహేర,జిల్లా అనుబంధ సంఘ అద ్యక్షులు కొత్తా సీతారా ములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సా యికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, వె ఐక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని వ్యక్తులను ఆరోగ్య వంతులుగా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మతి స్థిమితం లేని ఇద్దరు మగ వ్యక్తులను ఆరోగ్య వంతులుగా చేసిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి జూలై 2019 నాడు ఖమ్మం 3 టౌన్ పోలీస్ పరిధిలోని ప్రకాష్ నగర్ వద్ద గుర్తు తెలియని మతిసించలేని సుమారు 45 ఏళ్ల వయసున్న జుట్టు పెంచుకొని అంట్లు కట్టి మాసిన బట్టలతో చేతిలో కర్ర పట్టుకొని ప్రజలని ఇబ్బంది పెట్టగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా పోలీస్ వారు వెంటనే స్పందించి సదరు వ్యక్తి దగ్గరికి చేరుకొని మతిస్థిమితం లేని వ్యక్తిగా భావించి అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఈ గుర్తు తెలియని మతించలేని వ్యక్తిని అత్యంత కష్టం మీద అన్నం ఫౌండేషన్ లో చేర్చుకోవడం జరిగింది.మరొక గుర్తు తెలియని మతి స్థిమితం లేని వ్యక్తినిమార్చి 2022 నాడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గుర్తుతెలియని 50 సంవత్సరాల మతిస్థిమితం లేని మగ వ్యక్తి ప్రజల మీద రాళ్లేస్తుండగా ప్రజలు డయల్ 100 కి కాల్ చేయగా స్పందించిన పోలీసు వారు సదరు వ్యక్తి దగ్గరికి చేరుకొని వివరాలు సేకరించగా ఏమి చెప్పలేని స్థితి గడ్డం జుట్టు పెంచుకొని మాసిన బట్టలతో వికృత రూపంగా ప్రజలని భయభ్రాంతులను చేస్తుండగా కారేపల్లి పోలీసు వారు సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో వచ్చి సదరు మతిస్థిమితంలేని వ్యక్తిని అన్నం ఫౌండేషన్ కి అప్పగించగా అన్నం ఫౌండేషన్ కారేపల్లి నుండి ఖమ్మం తరలించి పైన పేర్కొన్న ఇద్దరికీ సపర్యాలు చేసి ఆకలి తీర్చి వైద్యం చేయించగా ఇటీవల కోలుకొని వారి కుటుంబ వివరాలు తెలియపరచగా ఇంటర్నెట్ ద్వారా పైన పేర్కొన్న ఇద్దరు వ్యక్తుల కుటుంబ సభ్యుల సమాచారం ఇంటర్నెట్ ద్వారా నిజామాబాద్ జిల్లా బోధన్ నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా స్పందించిన పోలీస్ వారు పై ఇద్దరి కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొని ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా నిజామాబాద్ జిల్లా బోధన్ లోని ఆచనపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ అజీమ్ ను బోధన్ ఎస్సై సమక్షంలో కుటుంబ సభ్యులైన తమ్ముడు అబ్దుల్ నయీం కు కుటుంబ సభ్యులకు అన్నం సేవా ఫౌండేషన్ వారు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా అబ్దుల్ అజీమ్ కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అబ్దుల్ అజీమ్ గత 15 సంవత్సరాలుగా మతిస్థిమితం కోల్పోయి కుటుంబ సభ్యులను ప్రజలను ఇబ్బంది పెట్టుచు ఎన్ని మందులు వాడినా తగ్గక గత నాలుగు సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయినాడు ఎంత వెతికినా మాకు ఆచూకీ దొరక క ఆశ వదులుకున్న తరుణంలో నేడు మా అన్న అబ్దుల్ అజీమ్ ని చేరదీసి బాగు చేసి మాకు అప్పగించినందుకు అన్నం ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.మరో వ్యక్తి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ గ్రామానికి చెందిన ఆవాల శ్రీనివాస్ మతిస్థిమితం కోల్పోయి గత 15 సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయి ఎన్ని చోట్ల వెతికిన ఆచూకీ దొరక క ఆశ వదులుకొని ఉన్నారు అటువంటి తరుణంలో రాడు లేడు అనుకోని స్థితిలో ఆవాల శ్రీనివాసులు వారినిపోలీస్ బండారు సురేష్ ఎత్తొండ గ్రామానికి చెం దిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో అప్పగించడం జరిగింది ఆవాల శ్రీనివాస్ కు వివాహమై భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు ఈ సందర్భంగా పోలీసులుకుటుంబ సభ్యులు తప్పిపోయిన వ్యక్తిని ఎన్ని సంవత్సరాల తర్వాత అప్పగించినందుకు అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఛలో ఎల్కతుర్తి

## -కేసీఆర్ మహా భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి

## -బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 27 :**
సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదేశాలు మేరకు మండల పరిది లింగాల గ్రామంలో దేవరపల్లి పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ముందుగా రజతోత్సవ మహా బారీ బహిరంగ సభ లో బాగంగా బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు అందులో భాగంగా టపాసులు కాల్చి జై కేసీఆర్ జై కేటిఆర్ జై సండ్ర నాయకత్వం వర్ధిల్లాలంటూ భారీ నినాదాలు చేశారు అనంతరం లింగాల గ్రామం నుండి 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల తో కేసిఆర్ రజతోత్సవ బారీ బహిరంగ సభ కు పయనమయ్యారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ బారీ బహిరంగ సభకు లక్షల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు అవుతున్నారని తెలిపారు మరల ఎన్నికలు ఇప్పుడు జరిపిన కూడా కే సీ ఆర్ వైపే ఓటర్లు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గత ఏడాదిన్నర పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూడా వచ్చి కే సీ ఆర్ ప్రసంగం ఏమి చెపుతారో అని శ్రద్ధగా వింటారని ఆయన జోస్యం చెప్పారు ఈ కేసీఆర్ మహా బారీ బహిరంగ సభ వల్ల దేశ రాజకీయా చరిత్రే మారి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం







**-సంఘం ద్వారా దేశానికి ఎంతో మంది నిష్ణాతులు**

**-లౌకిక తత్వంపై మాట్లాడితే యూనివర్సిటీల నుంచి సస్పెన్షన్**

**-శ్రమజీవుల పక్షాన నిలిచేది ఎస్ఎఫ్ఐ**

**-ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్**

**- ముగిసిన ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలు**

**-17 అంశాలపై తీర్మానాలు.. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం లాంటిదని... ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్ అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై ఇది నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతోందని... సెక్యులరిజంపై మాట్లాడినందుకు స్కాలర్స్ ను యూనివర్సిటీల నుంచి బహిష్కరిస్తోందని చెప్పారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో మూడు రోజులు కొనసాగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు సభలో భాగంగా నితీష్ నారాయణ్ ముఖ్యోపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ విశ్వవిద్యాలయం లాంటిది.... ఎలా జీవించాలో... ఎలాంటి వర్గ దృక్పథం కలిగి ఉండాలో.. నేర్పుతోందన్నారు. ధనిక, ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా శ్రమజీవుల పక్షాన ఈ సంఘం నిలబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. లౌకిక విధానంపై మాట్లాడినందుకు టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్లు వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ దేశానికి ఎంతోమంది నిష్ణాతులను ఇచ్చిందని తెలిపారు. జై భీమ్ చిత్ర ఇతివృత్తానికి సంబంధించిన జస్టిస్ చంద్రు ఎస్ఎఫ్ఐకి చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ ఎన్. రామ్ ఎస్ఎఫ్ఐ మొట్టమొదటి జాతీయ అధ్యక్షుడని తెలిపారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం దిశగా విద్యార్థుల దృక్పథం ఉండేలా ఎస్ఎఫ్ఐ కృషి సల్పాలన్నారు. త్యాగధనులు పుట్టిన గడ్డ ఖమ్మంలో మహాసభలు జరుగుతుండడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుల గడ్డ ముదిగొండ అని,ఖమ్మం చుట్టూ ఉద్యమాల చరిత్రే అల్లుకొని ఉందన్నారు. జాతీయ అధ్యక్షులు వీపీ సాను సంఘం నిర్మాణం పై మాట్లాడారు.

**విద్యా కాషాయీకరణను వ్యతిరేకించాలి- కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు**

విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుట్రలో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలో చివరి రోజు సౌహార్ధ సందేశం ఇచ్చారు. విద్యారంగంలో జ్యోతిష్యం, మూఢ విశ్వాసాలను చొప్పించి పాఠ్యపుస్తకాలను మార్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల వెనకబడిన తరగతులకు చెందిన పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేటికీ విద్యాలయాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతోందన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ వివక్షతకు గురవుతున్నారన్నారు. కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడకుండా సామాజిక న్యాయం సాధించలేమన్నారు. సామాజిక ఉద్యమాల ద్వారానే కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొట్టగలమన్నారు. అణచివేత, దోపిడీ, వివక్ష ఏ రూపంలో ఉన్నా వాటిని అంతం చేయాలనే సంకల్పంతో విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు విద్యార్థి లోకం బాసటగా నిలవాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కోయ చంద్రమోహన్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, సీఐటీయూ నాయకులు కల్లూరు మల్లేష్, ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు నాగేశ్వరరావు తదితరులు సౌహార్ధ సందేశాలిచ్చారు. మహాసభల్లో మొత్తం 17 తీర్మానాలను ఆమోదించారు. చివరగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**మహాసభ తీర్మానాలు...**

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభ మొత్తం 17 తీర్మానాలను ఆమోదించింది. నూతన జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలి, విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి, తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచి రెగ్యులర్ గా ఇవ్వాలి, మైనార్టీ హాస్టల్ ను బలోపేతం చేయాలి, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి, సాంకేతిక విద్యకు నిధులు పెంచాలి, ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజులు అరికట్టాలి, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలి, జిల్లాకో ఇంజనీరింగ్ కళాశాల, ప్రతినియోజక వర్గానికో పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలి, ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి.

ప్రైవేట్ యూనివర్సిటీలను వెనక్కి తీసుకోవాలి, విద్యార్థినులపై దాదులు, అత్యాచారాలను అరికట్టాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి, విద్యాశాఖలో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి, ప్రతీ పీహెచ్‌డీ విద్యార్థికి ఫెలోషిప్ ఇవ్వాలి, విద్యారంగంలో మత విద్వేషాలు వ్యతిరేకించాలి తదితర తీర్మానాలను సభ ఆమోదించింది.

## ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులైన భారతీయుల ఆత్మశాంతికై సంఘీభావ ర్యాలీ ని గాంధీచౌక్ గుండా పిఎస్ఆర్ రోడ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి అమాయకులైన భారతీయులకు ఆత్మశాంతికి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు , కల్వకుంట్ల గోపాలరావు , గెల్లా కృష్ణవేణి , మాడిశెట్టి మదన్మోహన్ , పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , వూటూరి లక్ష్మీ నరసింహారావు , బూర్లె పుల్లారావు , పాల్వాయి వేంకటేశ్వర రావు , కొణతం లక్ష్మీనారాయణ , కొంకిమళ్ళ మృత్యుంజయరావు , పసుమర్తి సాంబశివరావు , వీరవెల్లి రాజేష్ , సముద్రాల రాజేశ్వరి , కంది బండ వేణుగోపాల్ , వంగవీటి నవీన్ , ఓరుగంటి వెంకటేశ్ బాబు , వేంశెట్టి మోహన్ రావు , బిజ్జాల విశ్వనాథం , తేలుకుంట్ల ఓంకార్ , ఓలేటి రవికిరణ్ కుమార్ , షరాబు అజయ్ , బూర్లె లక్ష్మీనారాయణ , మేళ్లచెరువు కాంతారావు , పోలా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజులు జాతరలో మెక్కులు తీర్చుకున్న భక్తులు

**-మోటాపురం లో ముగిసిన వీరన్నస్వామి జాతర**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలం లోని మోటాపురం గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ వీరన్నస్వామి జాతర ఆదివారం తో ముగిసింది. ఈ నెల 25,26,27 వరకు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో జాతర అంగరంగ వైభవంగా జరిగింది.వీరన్న స్వామి విగ్రహం ను గ్రామంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. జాతర ను తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు.మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మొక్కులు చెల్లించకున్నారు.ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వీరన్నస్వామి ని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చావా కోటయ్య,ఏలూరి శ్రీనివాసరావు,రావెళ్ల కృష్ణారావు,చావా . కిరణ్కుమార్,బెల్లం పుల్లయ్య.బీ.వెంకటేశ్వర్లు, బెల్లం వాసు,భాగం మురళీ,ఇంటూరి అశోక్, కృష్ణమూర్తి,చావా హరి, అప్పారావు,నంబూరి నారాయణ,మద్దినేని నాగేశ్వరరావు,మందుల లక్ష్మయ్య,చావా ప్రవీణ్, భాగం హనుమంతరావు, ప్రభాకర్,రామారావు, వీరశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఎల్కతుర్తి

**-కేసిఆర్ మహా భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి**

**-బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోట్రు ప్రవీణ్ కుమార్**



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 27 :** సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలు మేరకు మండల పరిది యర్రబోయిన పల్లి గ్రామంలో పోట్రు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా రజతోత్సవ మహా బారీ బహిరంగ సభ లో బాగంగా బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు అందులో భాగంగా టపాసులు కాల్చి జై కేసీఆర్ జై కేటిఆర్ జై సండ్ర నాయకత్వం వర్ధిల్లాలంటూ భారీ నినాదాలు చేశారు అనంతరం 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల తో కేసిఆర్ రజతోత్సవ బారీ బహిరంగ సభ కు పయనమయ్యారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ బారీ బహిరంగ సభకు లక్షల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు అవుతున్నారని తెలిపారు మరల ఎన్నికలు ఇప్పుడు జరిపిన కూడా కే సీ ఆర్ వైపే ఓటర్లు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గత ఏడాదిన్నర పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూడా వచ్చి కే సీ ఆర్ ప్రసంగం ఏమి చెపుతారో అని శ్రద్ధగా వింటారని ఆయన జోస్యం చెప్పారు ఈ కేసీఆర్ మహా బారీ బహిరంగ సభ వల్ల దేశ రాజకీయా చరిత్రే మారి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ కిరణ్ కుమార్ గ్రామ మాజీ మహిళా సర్పంచ్ సింగిశాల పద్మా ప్రసాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 28 ఏప్రిల్ 2025

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు

-పార్టీ జండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు ఉన్నం
-రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు
-రాబోయే కాలంలో బిఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం
-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు సందర్భంగా పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. అనంతరం నాయకులు కార్యకర్తలు కలిసి రజతోత్సవ మహాసభకు బయలుదేరిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో జడ్పీ వై చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగబండి శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మరికంటి రేణు బాబు, నాయకులు అనగాని నరసింహారావు,అనగాని అనిత,నంబూరి సత్యనారాయణ,నెల్లూరి లీల ప్రసాద్,షేక్ హుస్సేన్, సేలం వెంకటలక్ష్మి, ఎండి వాజిద్,గొలుసు రవి,నరసింహారావు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు బయలుదేరి వెళ్లారు.

# కాంటాల జాప్యం పై మండిపడ్డ రైతులు

-లారీ లకు అడ్డుగా పడుకుని నిరసన
-కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు
-జిల్లా అధికారులు స్పందించాలని రైతులు వేడుకోలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని రాజారాంపేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు వేస్తున్నారని రైతులు మండిపడ్డారు.కేంద్రంలో కాంటాలలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆదివారం కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. గత నెల రోజులుగా కేంద్రంలో ధాన్యం ఆరబెట్టినప్పటికీ కాంటాలు వేయటం లేదని..మరి కొంత మందికి మాత్రం అప్పటికప్పుడే వచ్చిన ధాన్యం ను కూడ కాంటాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహకుల తీరు ను నిరసిస్తూ కేంద్రంలో నిరసన చేపట్టారు.అక్కడ ఉన్న లారీలను వెళ్లకుండా నేల పై పడుకుని అడ్డుకున్నారు.జిల్లా అదికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ను సందర్శించి సమగ్ర విచారణ చేసి



బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరిగే అవకతవకలపై విశాల్యం చేయాల్సిందేనని రైతులు మండిపడ్డారు. ఇప్పటివరకు లారీలను కదలనియమని భిష్మించుకున్నారు.ఈ విషయంపై రాజారాంపేట సొసైటీ సీఈఓ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# తిరుమలాయపాలెం వద్ద బీఆర్ఎస్ సభకు వెళ్తున్న బస్సులు అడ్డగింత

-బీఆర్ఎస్ సభకు వెళ్తున్న బస్సులు అడ్డుకున్న ఆర్టీవో, పోలీసులు
-ఆర్టీవో, పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేతల తాతా మధు, సండ్ర ఆగ్రహం
-బీఆర్ఎస్ నేతల జోక్యంతో ఆపిన బస్సులను పంపిన అధికారులు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





తిరుమలాయపాలెం వరంగల్ రోడ్డు పై బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు వెళ్తున్న బస్సులను అడ్డుకుం టున్న ఆర్టీవో.. పోలీసులు..సభకు వెళ్లకుండా శ్రేణులు, ప్రజల్ని పోలీసులు అడ్డుకుంటున్నారని బి ఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఆర్టీసీ వాహనాల్లో వస్తుంటే.... తనిఖీల పేరిట జప్తు చేస్తున్నారని మండిపడ్డారు . పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.... కాంగ్రెస్ ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారని బిఆర్ఎస్ నేతలు దుయ్యబట్టారు. అధికారులను అడ్డుపెట్టుకొని వరంగల్ సభకు వెళ్తున్న నాయకులకు, ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అడ్డుకట్ట వెయ్యలేరని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల లో ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకలకు హాజరైన ఖమ్మం జిల్లా నాయకులు ఎమ్మెల్సీ %ద% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, బండి పార్థ సారథి మరియు తదితర నాయకులు...



## మా స్నేహం మేము వెన్నటికి మరువం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మా స్నేహం మేము ఎన్నటికీ మరువం అని 1982 నుండి 1987 బ్యాచ్ లో ఎస్ ఎస్ సి చదువుకున్న బాల్యమిత్రులు అందరూ ఖమ్మంలోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్లో 39 ఏళ్లకు కలుసుకొని గత మధుర స్మృతులను గుర్తుచేసుకొని,ఒకరినొకరు పలకరించుకుని, యోగక్షేమములు అడిగి తెలుసుకున్న బాల్యమిత్రుల బృందం. ఈ కార్యక్రమం నడిపింపులో వేల్పుల శ్రీనివాస్,ఎక్కిరాల శ్రీనివాస్,ఎన్ వి సత్యనారా యణ,ఎస్ కె జావీద్,రావెళ్ల అరవింద్, హిమబిందు,రెహనా సుల్తానా, నాగార్జున,కందికొండ శ్రీనివాసరావు మిత్రులందరిని కలుపుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మిత్రులందరు బాల్య స్మృతులను గుర్తు చేసుకుని సంతోషించారు.దేవుడు ఆరోగ్యం,ఆయుషు కల్పించి నడిపిస్తే మరోసారి ఈ రీతిగా కలుసుకునే గొప్ప భాగ్యాన్ని దేవుడు కలుగజేయాలని కోరుకున్నారు.

## తుమ్మలను కలిసిన జారండ్ వ్యవసాయ శాఖ మంత్రి

సూర్య ప్రతినిధి ఖమ్మం



హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్లో జారండ్ రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి శిల్పి నేహా తెర్కే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిశారు.శిల్పి నేహా తెర్కే 30-04-2025 వరకు తెలంగాణ లో పర్యటించనున్నారు. పర్యట నలో భాగంగా ఎన్ ఎమ్మార్ ఫిష్ ఫార్మ్, ఎన్ ఎఫ్ ఆర్ డి ఐఐఎంఆర్ సంబంధిత సమావేశాలలో పాల్గొననున్నారు.పాల్గొన అధికారులర ఘునందన్ రావు ఐఏఎస్, ఏపీసీ అండ్ సెక్రటరీ యాస్మిన్ పాషా ఐఏఎస్ డైరెక్టర్ హార్టికల్చర్.

## కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయింది

– మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.



హైదరాబాద్ :-సూర్య ప్రతినిధి

భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. భారాస రజతోత్సవాల సం దర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు."గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మా ట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు.కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టి ందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయ లేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆట ంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపా లన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది"అని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.